## రేపు వనసమారాధన, సకుటుంబ సమేతంగా తరలిరండి

# కలిసి భోంచేద్దాం

### మీడియా సమావేశం ద్వారా వివిధ రంగాల ప్రముఖులకు టీఎన్జీఓస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్ పిలుపు

- వన భోజనాల ఔన్నత్యాన్ని కాపాడేలా టీఎన్జీఓస్ తొలి అడుగు
- సాంప్రదాయ పద్ధతుల్లో వనసమారాధన
- 21రకాల రుచులతో నోనూరించే వంటకాలు
- శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి
- ఉద్యోగుల ఆత్మగౌరవం పెంచేలా టీఎన్జీఓస్ నిరంతర ప్రయత్నం
- రేపు గోపాలపురం గోశాల రోడ్డులోని వరమ్మ మామిడి తోటలో వనసమారాధనను భారీ ఏర్పాట్లు
- మంత్రి అజయ్, ఎంపీలు, కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ వారియర్ సహా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు రాక
- అతిథులుగా రానున్న టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిండ్ల రాజేందర్, రాయకంటి ప్రతాప్
- విలేకరుల సమావేశంలో టీజేఏసీ ఛైర్మన్, టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

'సకుటుంబ సమేతంగా తరలిరండి..రేపు గోపాలపురం గోశాల సమీపంలోని వరమ్మ మామిడితోటలో సనాతన సాంప్రదాయ పద్ధతిలో, శాస్త్రోక్తంగా జరిగే టీఎన్జీఓస్ వనసమారాధనకు విచ్చేసి మాతో కలిసి భోంచేసి ఆనందాన్ని పంచుకోండి... మీ రాక మాకెంతో ఆనందం, మీకోసం 21రకాల రుచికరమైన వంటకాలు సిద్ధం చేస్తున్నాం.. కులమతాలకు తావులేని, కులభోజనాలకు ఆస్కారం లేని వనసమారాధన ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ఏర్పాటుచేసిన టీఎన్జీఓస్ వనభోజనాలకు రండి..' అంటూ టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, టీజేఏసీ ఛైర్మన్ అఫ్జల్ హసన్ శుక్రవారం టీఎన్జీఓస్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం సాక్షిగా వివిధ రంగాలకు చెందిన వారికి ఆత్మీయ పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... రేపు జరిగే వనసమారాధనలో పూర్తిగా ప్రకృతి ఒడిలో ఓలలాడుతూ, ఆనందంగా గడుపుదామని పిలుపునిచ్చారు. గతంలో మన పూర్వీకులు ప్రకృతిని ప్రేమిస్తూ కులమతాలకు తావేలేని విధంగా నిర్వహించుకున్న వనసమారాధనను మళ్లీ తీసుకొచ్చేలా మార్పును కోరుతూ టీఎన్జీఓస్ తొలిఅడుగు వేస్తోందన్నారు. అందుకోసం పూజలు, అభిషేకాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సహపంక్తి భోజనాలు ఏర్పాటుచేశామన్నారు. ఉదయం 7.30గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమౌ తాయన్నారు. 8గంటలకు గణపతి పూజ, రుద్రాభిషేకం, గౌరీపూజ, ఉసిరిచెట్టు, మారేడు చెట్లకు పూజలతో వనసమారాధన ప్రారంభమౌతుందన్నారు. టీఎన్జీఓస్ కమిటీకి ముందస్తుగా తమ పేర్లు నమోదుచేసుకున్న వారికి పూజా సామాగ్రి సహా, ఏర్పాట్లుచేస్తామన్నారు. 10గంటలకు వనసమారాధనలో ముఖ్యఅతిథులకు, రాజకీయ ప్రముఖులకు, టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల వారికి పూర్ణకుంభ స్వాగతం, సత్కారం, సాదర స్వాగతంతో పాటు వేదపండితుల ఆశీర్వచనం ఉందన్నారు. 10.30గంటలకు గౌరవ అతిథులచేత జ్యోతి ప్రజ్వలన, స్వాగతోపన్యాసం ఉందన్నారు. 12.30గంటలకు పిల్లా పాపలతో, సతీసమేతంగా టీఎన్జీఓస్ కుటుంబ సభ్యుల సహపంక్తి భోజనం మొదలగు కార్యక్రమాలుంటాయని అన్నారు. మధ్యాహ్నం రెండు గంటలనుండి క్రీడాపోటీలు, ఆర్కెస్ట్రా ఆటలు, పాటలు వినోద కార్యక్రమాలు ఉంటాయన్నారు. 3గంటలకు టీ స్నాక్స్, ఐదు గంటలక అతిథులకు వీడ్కోలు కార్యక్రమం ఉందన్నారు. 5.30గంటలకు వన సమారాధన ముగింపు కార్యక్రమం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి గెజిటెడ్, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్, పంచాయతీ రాజ్ అసోసియేషన్, ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయీస్ యూనియన్, జిల్లా డ్రైవర్ల సంఘం సభ్యులు, జర్నలిస్టులు వారి కుటుంబ సమేతంగా హాజరుకావాలని అఫ్జల్ హసన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్‌వీఎస్ సాగర్, టీఎన్జీఓస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, టీజీఓ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ట్రెసా అధ్యక్షులు తుంబూరు సునీల్‌రెడ్డి, మల్లెల రవీంద్ర ప్రసాద్, కోడిలింగయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, జిల్లా కార్యదర్శి ఈ.స్వప్న, ఖమ్మం నగర అధ్యక్షులు నాగుల్‌మీరా, కార్యదర్శి కట్టానవీన్, మార్కెట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### మధిర, ఎర్రుపాలెంలో పర్యటించిన

# మాజీ ఎంపీ పొంగులేటి





వనం నాగయ్య, కెరటం న్యూస్

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధిర పట్టణంలో శు క్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్లు తుళ్లూరి బ్రహ్మయ్య, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, డాక్టర్ కోటా రాంబాబు, సొసైటీ ఛైర్మన్ కటికల సీతారామిరెడ్డి, ఎర్రుపాలెం జెడ్పీటీసీ శీలం కవిత, దేవిశెట్టి రంగారావు, చెరుకూరి నాగార్జున్, తమ్మారపు బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు. అనంతరం తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎర్రుపాలెం మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా జమలాపురం, నర్సింహాపురం, వెంకటాపురం గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారిని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. అదేవిధంగా పలు శు భ కార్యక్రమాల్లో పాల్గొని పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్లు తుళ్లూరి బ్రహ్మయ్య, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, డాక్టర్ కోటా రాంబాబు, ఎర్రుపాలెం జెడ్పీటీసీ శీలం కవిత, ఎంపీటీసీ జయలక్ష్మి, అంకసాల శ్రీనివాసరావు, శీలం ఉమామహేశ్వరి, సర్పంచులు శివాజీ, పుల్లారెడ్డి, లక్ష్మి, పీఏసీఎస్ ఛైర్మన్లు అక్కిరెడ్డి, కృష్ణారెడ్డి, శేగిరెడ్డి శ్రీకాంత్రెడ్డి, లక్కిరెడ్డి నర్సిరెడ్డి, శీలం వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.